అంబికా కాలనీలో లో ప్రెషర్ సమస్యను పరిష్కరించాలి



కార్పొరేటర్ రవీందర్‌రెడ్డికి కాలనీ సమస్యలను వివరిస్తున్న అంబికా కాలనీ వాసులు

బాలానగర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ పరిధిలోని అంబికా కాలనీ వాసులు శనివారం ఉదయం కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డిని వినాయకనగర్‌లోని ఆయన కార్యాలయంలో కలిశారు. లో ప్రెషర్ కారణంగా కాలనీలో నీటి సమస్య తలెతుత్తోందని, సరిపడా నీళ్లు పట్టుకోలేక పోతున్నామని తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్‌కు వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ జలమండలి అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి అక్కడికక్కడే సమస్య పరిష్కారమయ్యేలా చూస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.

కేసీఆర్ ప్రసంగం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు



కార్యకర్తలతో కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఫతేనగర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్‌లో తలపెట్టిన బీఆర్ఎస్ రజతోత్సవ మహా సభను విజయవంతం చేయాలని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. శనివారం ఉదయం డివిజన్ పరిధి భగత్‌సింగ్ పార్కులో డివిజన్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పలు సూచనలు చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలైనా అభివృద్ధి పనులేమి ముందుకు సాగడం లేదన్నారు. కాంగ్రెస్ పాలనతో విసిగి వేసారి పోయిన తెలంగాణ ప్రజలు కేసీఆర్ ఏం మాట్లాడతారోనని ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. 27న వరంగల్ సభతో బీఆర్ఎస్ సత్తాను చాటాలని ఆయన బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ ఒక్కటే ఆశాజ్యోతి



ఓల్డుబోయినపల్లిలో గోడలకు పోస్టర్లు అంటిస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

ఓల్డుబోయినపల్లి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): వరంగల్‌లో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు ఓల్డుబోయినపల్లి డివిజన్ నాయకులంతా గట్టిగా శ్రమిస్తున్నారు. కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ నేతృత్వంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు బస్తీలలో వాల్ పోస్టర్లు అంటిస్తూ, కరపత్రాలు పంచుతున్నారు. కార్పొరేటర్ ముద్దం స్వయంగా పోస్టర్లను అంటిస్తూ ముఖ్యనేతలను స్వయంగా కలుస్తూ రజతోత్సవ సభకు రావాలని ఆహ్వానిస్తుండడం అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనతో విసిగిపోయిన తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ ఒక్కటే ఆశాజ్యోతి కాగలదని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ ఎజాజ్, జనరల్ సెక్రెటరీ హరినాథ్, నాయకులు గడ్డం నర్సింహ, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, బాలరాజు, మక్కుల సత్యనారాయణ, ఇమ్రాన్, సరోజ, సంతోషి, కమల తదితరులు పాల్గొన్నారు.

బస్టాపుల్లో సరైన సదుపాయాలు కల్పిస్తాం



బస్టాపులో తనిఖీలు చేస్తున్న డిప్యూటీ ఆర్ఎం అపర్ణకల్యాణి, ఆర్టీసీ సిబ్బంది

ఫతేనగర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు సరైన సదుపాయలను కల్పించడమే తమ ముఖ్య లక్ష్యమని కూకట్‌పల్లి డిప్యూటీ ఆర్ఎం అపర్ణ కల్యాణి అన్నారు. శనివారం కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని పలు బస్టాపుల్లో తనిఖీలు నిర్వహించి ప్రయాణికులను సమస్యలు, సలహాలు అడిగి తెలుసున్నారు.

ప్రయాణికులకు క్యూఆర్ కోడ్ ఉన్న కీ చెయిన్లు



ప్రయాణికులకు కీ చెయిన్లు అందజేస్తున్న డిపో డీఎం హరి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత

ఫతేనగర్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): 'ప్రయాణికుల సానుభూతి దినోత్సవం' సందర్భంగా టీఎస్ ఆర్టీసీ కూకట్‌పల్లి డిపో అధికారులు బస్సుల్లో ప్రయాణిస్తున్న వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ అందజేసే కీచైయిన్లను ప్రయాణిలకు అందజేశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి డిపో డీఎం హరి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత మాట్లాడుతూ, ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేయడమే తమ లక్ష్యమన్నారు. ఆర్టీసీ అందజేసే కీ చెయిన్లకు ఒక వైపు క్యూఆర్ కోడ్, మరో వైపు ఆర్టీసీ లోగో ఉంటుందన్నారు. నగదు రహిత పేమెంట్ల కోసం, ప్రయాణికుల సౌకర్యార్థం ఈ విధానాన్ని ఆర్టీసీ ప్రవేశ పెట్టిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

చందానగర్‌లో రన్ ఫర్ జీసస్ ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవులు

చందానగర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): అన్ని మతాల పండుగలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమప్రాధాన్యత ఇస్తుందని మాదాపూర్ కార్పొరేటర్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ ర్యాలీని శనివారం చందానగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగదీశ్వర్‌గౌడ్ హాజరై ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏసుపాదం, సభ్యులు రాజు, కమలాకర్, స్వర్ణలత, శ్రీనివాస్, ప్రసాదరావు, సౌందర్య రాజన్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచుకోని అంజన్న ఆలయం

- ప్రత్యేక పూజలకు నోచుకోని స్వామివారు
- రోజు రోజుకూ తగ్గిపోతున్న భక్తులు
- దాతల సహకారంతో పూజలు, వేడుకల నిర్వహణ
- అభివృద్ధిని పట్టించుకోని ఆలయ కమిటీ సభ్యులు



బాలానగర్ విలేజ్‌లో ఉన్న వీరాంజనేయ స్వామి ఆలయం, బీటలు వారిన ఆలయ పైకప్పు

బాలానగర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): బాలానగర్ విలేజ్‌లోని వీరాంనేయ స్వామి ఆలయం అభివృద్ధికి నోచుకోక శిథిలావస్థకు చేరింది. 80 ఏళ్ల చరిత్ర గల ఈ పురాతన ఆలయానికి మంగళ, శనివారాల్లో ఒకప్పుడు భారీగా భక్తులు వచ్చేవారు. అయితే, ఆలయంలో ప్రత్యేక పూజలు చేసే పరిస్థితి లేక పోవడంతో రోజు రోజుకూ స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య కూడా తగ్గిపోతోంది.

దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నప్పటికీ..

ఎంతో విశిష్టత గల బాలానగర్ విలేజ్‌లోని వీరాంనేయ స్వామి ఆలయాన్ని ఎండోమెంట్ డిపార్టుమెంట్ పరిధిలో ఉంది. ఇప్పటి వరకు ఆరు కమిటీలు మారిన ఆలయ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఆలయ పైకప్పు పగుళ్లు తీసి ఉంది. ఆలయ పిల్లర్లు పెచ్చులూడుతున్నాయి. ఆలయ ప్రహరీ శిథిలావస్థకు ప్రమాదకరంగా ఉంది. ఆలయానికి ఎలాంటి ఆదాయం లేకపోవడంతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసే పరిస్థితి కూడా లేకుండాపోయింది.

దాతలు, భక్తుల సహకారంతోనే వేడుకలు..

ఆలయంలో పర్వదినాల్లో విశేష పూజలు లేదా వేడుకలు నిర్వహించాలన్నా దాతలు, భక్తులు ముందుకు వస్తేగాని నిర్వహించలేని పరిస్థితి ఉంది. తాజాగా సీతారాముల కల్యాణం, హనుమాన్ జయంతి వేడుకలు సైతం భక్తుల సహాయ సహకారాలతోనే నిర్వహించినట్లు స్థానికులు తెలిపారు.

ఆలయ కమిటీ ఉన్నట్టా.. లేనట్టా?

ఆలయం ఎండోమెంట్ శాఖ పరిధిలోకి వచ్చిన నాటి నుంచి ఆలయ నిర్వహణ అభివృద్ధి కోసం 6 కమిటీలు వేశారు. తాజాగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త కమిటీని నియమించారు. నెలలు గడుస్తున్న ఆలయ అభివృద్ధిపై కమిటీ చైర్మెన్ సింగజోగి ప్రవీణ్, కమిటీ సభ్యులు, ఎండోమెంట్ అధికారి ఎలాంటి కార్యాచరణను చేపట్టకపోవడం, ప్రణాళికను సిద్ధం చేయకపోవడంపై భక్తులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఆలయ విషయమై మాట్లాడేందుకు నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ చైర్మన్ సింగజోగి ప్రవీణ్‌కుమార్‌కు ఫోన్ చేస్తే ఎత్తడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఆలయ ఎండోమెంట్ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు ఆలయ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని భక్తులు కోరుతున్నారు.

ఆలయ అభివృద్ధిపై చర్చించారు

కూకట్‌పల్లి రామాలయంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉండడంతో ఎక్కువ సమయం అక్కడే కేటాయించాల్సి వస్తోంది. గత కొన్ని రోజుల క్రితం స్థానిక నాయకులంతా ఆలయ విషయమై సమావేశమయ్యారు. ఆలయాన్ని అభివృద్ధి చేసే విషయంపై చర్చించారు. మరోసారి ఆలయ కమిటీ చైర్మన్‌తో సమావేశమైతే అన్ని విషయాలు తెలుస్తాయి.

- ఆలయ ఈఓ అంజయ్య

అంజన్న ఆలయాలను నిర్లక్ష్యం చేయకూడదు

పురాతన ఆలయాలను నిర్లక్ష్యం చేస్తే అరిష్టం. అందుకే పురాతన ఆలయాల పట్ల అందరూ ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తారు. ఇప్పటికైనా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే ఆలయ అభివృద్ధికి కావాల్సిన చర్యలు చేపట్టాలి.

- విష్ణు పటేల్, స్థానికుడు

స్వామివారికి పూజలు లేకుంటే భక్తులు ఎలా వస్తారు?

ఆలయాల్లో స్వామి వారికి పూజలు, ధూప దీప నైవేద్యాలు లేక పోతే భక్తులు ఎలా వస్తారు. ఆలయ అర్చకులు మాత్రం ఎంత వరకు ఖర్చు చేస్తారు. వారి వద్ద కూడా డబ్బులు ఉండాలి కదా. ఆలయ కమిటీ ఆలయ అభివృద్ధికి తొందరగా చర్యలు చేపట్టాలి.

- ఝాన్సీ, భక్తురాలు.

పూజలు, వేడుకలు నిర్వహించేందుకు ఇబ్బందికరంగా ఉంది

ఆలయంలో శ్రీరామనవమి, హనుమాన్ జయంతి లాంటి వేడుకలు నిర్వహించాలంటే ఇబ్బందిగా ఉంది. దాతలు ఇచ్చే కొద్ది పాటి డబ్బుతో పూజా కార్యక్రమాలను జరిపిస్తున్నాం. ఇటీవల సీతారాముల కల్యాణాన్ని నిర్వహించేందుకు ఒక్కడినే ఇబ్బంది పడాల్సి వచ్చింది. ఇప్పటికైనా ఎండోమెంట్ అధికారులు చర్యలు చేపట్టి నూతన కమిటీని ఏర్పాటు చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తే బాగుంటుంది.

- శ్రీనివాసాచార్యులు, ఆలయ అర్చకులు

ప్రజలు తాగేందుకు నీళ్లు ఇవ్వలేరా?

అధికారులను ప్రశ్నించిన ఎమ్మెల్యే మాధవరం



ప్రజలను అడిగి నీటి సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రజలు తాగేందుకు కూడా నీళ్లు ఇవ్వలేరా అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ప్రశ్నించారు. కేపీహెచ్‌బీ ఫేజ్-1, ఫేజ్-2 అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు జలమండలి జీఎం ప్రభాకర్‌రావు, మేనేజర్ వైష్ణవి, అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన ఎల్ఐజీ గృహాల్లో తాగునీటి సరఫరాను పరిశీలించారు. నీటి సరఫరా గ్రౌండ్ ఫ్లోర్‌లో వారికే సరిపోవడం లేదని, రెండు, మూడు అంతస్తుల్లో ఉండే వారి పరిస్థితి ఏంటని ఆయన పశ్నించారు. ఎల్ఐజీ, ఎంఐజీ, ఈడబ్ల్యూఎస్, హెచ్ఐజీ గృహ సముదాయాల్లో ఉండే పేదలకు తాగునీటిని కూడా సరఫరా చేయలేరా అని అన్నారు. మోటార్లు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం ఎంత వరకు సమంజసమో ఆలోచించాలన్నారు. వ్యాపార, వాణిజ్య అవసరాల కోసం మోటార్లు పెట్టుకుంటే చర్యలు తీసుకోవాలని కానీ, గృహ అవసరాల కోసం సంపు నుంచి పైకి వెళ్లేదుకు, లో ప్రెషర్ సమయంలో మోటార్ పెట్టుకోకపోతే నీళ్ల ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. పేదలపై ప్రతాపం చూపకుండా పెద్దలపై యాక్షన్ తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తాగునీరు ఇవ్వలేక ప్రజలను మోటార్ల పేరుతో వేధిస్తుందని ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతి కుటుంబానికి నెలకు 20వేల లీటర్లు ఫ్రీగా ఇస్తుంటే కాంగ్రెస్ సర్కారు మాత్రం తాగునీరు అందించలేకపోతుందని విమర్శించారు. పేదల జోలికి వస్తే జలమండలి కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేస్తానని ఆయన హెచ్చరించారు.

బందా విశ్వేశ్వరరావుకు నివాళి



బందా విశ్వేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలో నాలుగో రోడ్డులో బందా విశ్వేశ్వరావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మాజీ కౌన్సిలర్ హరీష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన కాలనీ ఆవిర్భావం నుంచి ఉన్నారని, పేద ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడ్డారన్నారు. కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లోని హౌసింగ్ బోర్డు ఫంక్షన్ హాల్లో బీజేపీ సీనియర్ నాయకుడు బందా విశ్వేశ్వరావు సంతాప సభను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు భైరెడ్డి గోపాల్‌రెడ్డి, పట్లోళ్ల నాగిరెడ్డి, విద్యా వెంకట్, చెరుకు కుమారస్వామి, మధు గౌడ్, కట్టా నరసింగరావు, పిడుగు నాగశ్రీనివాస్, సూరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మా సమస్యలు పరిష్కరించండి

- ఎమ్మెల్సీ కోదండరాంను కోరిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు



ఎమ్మెల్సీ కోదండరాంతో కలిసి వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

బాలానగర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): బస్తీ దవాఖానాల్లో పనిచేస్తున్న సపోర్టింగ్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు శనివారం ఎమ్మెల్సీ కోదండరాంను ఆయన నివాసంలో కలిసి తమ సమస్యలను వివరించారు. కాంట్రాక్టు/ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న సపోర్టింగ్ స్టాఫ్‌కు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వేతనాలు పెరిగినప్పటికీ కటింగ్స్ పోను కేవలం రూ.9,917 మాత్రమే వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన కోదండరాం సిబ్బందిని వెంటబెట్టుకుని కోఠి వెళ్లి వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ కరుణను కలిశారు. వేతనాలలో మినహాయించిన ప్రావిడెంట్ ఫండ్, కంట్రిబ్యూషన్ ఎమౌంట్‌ను స్టేట్ హెల్త్ సొసైటీ, డిస్ట్రిక్ట్ హెల్త్ సొసైటీ, ఏజెన్సీల నుంచి జమచేయాలని కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్‌కేవీ కన్వీనర్ ఆకుల శ్రీనివాస్, తెలంగాణ బస్తీ దవాఖానాల కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగళపాటి సుమన్, కన్వీనర్ మెతుకు ఉప్పలయ్య, అసోసియేషన్ ప్రతినిధులు స్వప్న, శాంతమ్మ, పావని, హారిక, అనిత, అంబిక, మహేష్, భావిక, లావణ్య పాల్గొన్నారు.

మసీద్‌లో ఎమ్మెల్యే ప్రార్థనలు



వజూఖానా ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): మూసాపేట జామా మసీద్‌లో మసీద్ కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శనివారం మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్‌తో కలిసి వజూఖానా ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హజ్రత్ సమాతుల్లా ఖాద్రీ, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, షరీఫ్, ఖుర్షీద్, చున్నూ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత..

బోయినపల్లి డివిజన్‌కు చెందిన కలిచెట్టు నాగేందర్‌కు సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా మంజూరైన రూ.1.15 లక్షల చెక్కును తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.

రేషన్ కార్డుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించండి



అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

ఓల్డుబోయినపల్లి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): రేషన్ కార్డుల దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అవకతవకలు జరగకుండా చూడాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అధికారులకు సూచించారు. శనివారం ఓల్డుబోయినపల్లి హస్మత్‌పేట్‌లో రేషన్ కార్డుల దరఖాస్తులను తనిఖీ చేసేందుకు వచ్చిన సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ శృతిని కలిసి తనిఖీల తీరును పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి దరఖాస్తుదారుల సమాచారాన్ని సేకరించాలని కోరారు. ఎలాంటి సహకారం కావాలన్నా తమను సంప్రదించవచ్చని ఆయన అధికారులకు సూచించారు. ఈ విషయంపై డిప్యూటీ తహసీల్దార్ శృతిని ఆంధ్రజ్యోతి వివరాలు కోరంగా.. ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో రేషన్ కార్డుల కోసం సుమారు 1500 దరఖాస్తులు వచ్చాయన్నారు. మూడు రోజుల నుంచి దరఖాస్తుల వెరిఫికేషన్ జరుగుతోందని, ఇప్పటి వరకు 70 దరఖాస్తుల పరిశీలన పూర్తయిందన్నారు. డీలర్ల సహాయంతో అడ్రస్‌లు తెలుసుకుంటున్నట్లు తెలిపారు.

శ్మశానవాటిక అభివృద్ధి పనులు ప్రారంభం

అల్లాపూర్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వి.రామారావు నగర్‌లో కార్పొరేటర్ సబీహ బేగం శనివారం పర్యటించారు. రూ.25 లక్షల వ్యయంతో చేపట్టిన ముస్లిం స్మశాన వాటిక అభివృద్ధి పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చొరవతో నిధులు మంజూరు చేయించి డివిజన్ పరిధిలోని కాలనీల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ఖబరస్తాన్‌లో కొత్తగా బోరు బావి, అంత్యక్రియలకు వచ్చిన వారికి షెడ్డు, గదుల మరమ్మతులు, కంపౌండ్ వాల్ పెయింటింగ్ పనులు, గ్రిల్‌తో పాటు పలు అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ వినాయకరావు, బీఆర్ఎస్ పార్టీ కూకట్‌పల్లి బీసీ సెల్ అధ్యక్షుడు నాగుల సత్యం, వెంకటయ్య యాదవ్, మక్బూద్, ముక్తార్, మన్సూర్, రామ్‌రెడ్డి, ఆవుల సంజీవ, వెంకటరమణ, అక్రమ్, శేషారావు, రాజు చారి పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 15, వంకాయ 18, బెండకాయ 35, పచ్చి మిర్చి 33, బజ్జి మిర్చి 28, కాకరకాయ 32, బీరకాయ 35, క్యాబేజీ 10, బీన్స్ 65, క్యారెట్ 18, గోబి పువ్వు 18, దొండకాయ 18, చిక్కుడు కాయ 55, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 17, క్యాప్సికం 40, ఆలుగడ్డ 25, కీర 15, దోసకాయ 15, సొరకాయ 12, పొట్లకాయ 18, కంద 85, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 18, మామిడి కాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 32, ముల్లంగి 4-5, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 60-70, మునగ కాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింత పండు 160, పండు మిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

మౌలిక వసతుల కల్పనే లక్ష్యం



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యమని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. సర్దార్ పటేల్‌నగర్, ఎన్ఆర్ఎస్ఏ కాలనీల్లో సీసీ రోడ్లు, ఏడో ఫేజ్ దోబీ ఘాట్‌లో బోర్‌వెల్ పనులను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, డీఈ శంకర్, ఏఈ సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

హైదర్‌నగర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. ప్రగతి నగర్ రోడ్డు తులసి నగర్‌కు చెందిన పుప్పాల సుజాత(30)ను శుక్రవారం రాత్రి 12.30 గంటల సమయంలో కూకట్‌పల్లిలోని రాందేవ్‌రావు హాస్పిటల్‌కు ఆమె భర్త లక్ష్మణ్ అంబులెన్స్‌లో తీసుకువచ్చాడు. ఆమె అపస్మారక స్థితిలో ఉండటంతో వెంటనే వైద్యులు సీపీఆర్ చేశారు. అయినప్పటికీ సుజాత మృతిచెందింది. ఈ విషయం డాక్టర్లు సుజాత భర్త లక్ష్మణ్‌కు చెప్పగా అతడు బాత్రూమ్‌కు వెళ్లి అక్కడి నుంచి పరారయ్యాడు. డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది లక్ష్మణ్‌కు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో హాస్పిటల్ సిబ్బంది కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి రూ.కోటి విరాళం అభినందనీయం



వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఈటల రాజేందర్‌ను గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

హైదర్‌నగర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్టుల శ్రేయస్సు, సంక్షేమం కోసం బీజేపీ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు కోటి రూపాయల సాయం ప్రకటించడం వారి ఉదార హృదయానికి నిదర్శనమని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకలను వివేకానందనగర్‌లోని ఆయన నివాసం వద్ద అభిమానుల, పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఈటల రాజేందర్ హాజరై రాజేశ్వరరావును సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమ నిధికి కోటి రూపాయలు ప్రకటించిన రాజేశ్వరరావు.. ఈటల రాజేందర్ చేతుల మీదుగా రూ.25 లక్షలను జర్నలిస్టుల హౌసింగ్ కమిటీ సభ్యులకు అందజేశారు.

రన్నింగ్ బస్ నుంచి దిగుతుండగా ప్రమాదం

బాలానగర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): బస్టాపు దాటిపోతోందని రన్నింగ్ బస్సులోంచి దూకిన మహిళ తీవ్ర గాయాలపాలైంది.. ఈ ఘటన శనివారం ఉదయం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చింతల్ భగత్‌సింగ్‌నగర్‌లో నివసించే బి.అనిత(40) బాలానగర్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో స్వీపర్‌గా పనిచేస్తోంది. ఈ క్రమంలో ఆమె శనివారం ఉదయం విధులకు వెళ్లేందుకు ఇంటి నుంచి బయలుదేరింది. గణేష్‌నగర్ బస్టాపు వద్ద దుండిగల్ నుంచి అఫ్జల్‌గంజ్ వైపు వెళ్లే బస్సు ఎక్కింది. బస్సు రద్దీగా ఉండడంతో బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా బస్టాపును గమనించలేదు. దీంతో బస్టాపు దాటిందని తెలుసుకుని డ్రైవర్‌ను బస్సు ఆపమని కోరింది. అయితే డ్రైవర్ బస్సు ఆపేలోపే కిందకు దూకడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ఆమెను 108 సహాయంతో జీడిమెట్ల మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


చాకలివాని కుంట పక్కన వివాదాస్పద స్థలంలో డంప్ చేసిన బండరాళ్లు

అక్రమ డంపింగ్‌ను అడ్డుకోవాలి

గచ్చిబౌలి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి చాకలివానికుంట పక్కన ఉన్న వివాదాస్పద స్థలం డంపింగ్‌యార్డుగా మారింది. దీంతో పక్కనే ఉన్న ఆదర్శనగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అర్ధరాత్రి వాహనాలు పెద్దపెద్ద బండరాళ్లు తీసుకువచ్చి ఇక్కడ డంప్ చేయడంతో డ్రైనేజీ పైపులైన్లు పగిలిపోతున్నాయని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మల్లారెడ్డి తెలిపారు. ఈ అక్రమడంపింగ్ యార్డుపై తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఈ స్థలంలో బండరాళ్లు, ఇసుక, ఇటుకలు వేసుకుని వ్యాపారాలు చేసేవారని, తాము అడ్డుకోవడంతో ఆ వ్యాపారులు ఆగిపోయాయన్నారు. అయితే తాజాగా బండరాళ్లు వేస్తూ కాలనీవాసులకు అసౌకర్యం కలిగిస్తున్నారని చెప్పారు. అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

గచ్చిబౌలి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని కాలనీలు, బస్తీలకు సమాంతరంగా తాగునీటిని సరఫరా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని మెట్రో వాటర్ మియాపూర్ డివిజన్ జనరల్ మేనేజర్ బ్రిజేష్ అన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లిలో సోమవారం నుంచి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అక్రమంగా ఏర్పాటు చేసిన మోటార్లు, అక్రమ కనెక్షన్లపై చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.


ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవులు

చందానగర్‌లో రన్ ఫర్ జీసస్ ర్యాలీ

చందానగర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): అన్ని మతాల పండుగలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమప్రాధాన్యత ఇస్తుందని మాదాపూర్ కార్పొరేటర్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ ర్యాలీని శనివారం చందానగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగదీశ్వర్‌గౌడ్ హాజరై ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏసుపాదం, సభ్యులు రాజు, కమలాకర్, స్వర్ణలత, శ్రీనివాస్, ప్రసాదరావు, సౌందర్య రాజన్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.


వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఈటల రాజేందర్‌ను గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

జర్నలిస్టుల సంక్షేమానికి
రూ.కోటి విరాళం అభినందనీయం

హైదర్‌నగర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్టుల శ్రేయస్సు, సంక్షేమం కోసం బీజేపీ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు కోటి రూపాయల సాయం ప్రకటించడం వారి ఉదార హృదయానికి నిదర్శనమని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకలను వివేకానందనగర్‌లోని ఆయన నివాసం వద్ద అభిమానుల, పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యకరమానికి ఎంపీ ఈటల రాజేందర్ హాజరై రాజేశ్వరరావును సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమ నిధికి కోటి రూపాయలు ప్రకటించిన రాజేశ్వరరావు.. ఈటల రాజేందర్ చేతుల మీదుగా రూ.25 లక్షలను జర్నలిస్టుల హౌసింగ్ కమిటీ సభ్యులకు అందజేశారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు

ఆల్విన్‌కాలనీలో మజ్జిగ పంపిణీ

హైదర్‌నగర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): హన్విత్ మాడ్యులర్ ఫ్యాక్టరీ హోమ్ ఇంటీరియర్స్ ఆధ్వర్యంలో ఆల్విన్‌కాలనీలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరై మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎండలకు ఇబ్బందులు పడుతున్న ప్రజలకు మజ్జిగ అందించి దాహార్తి తీర్చడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అంజయ్యయాదవ్, నాగేష్‌గౌడ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

హైదర్‌నగర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. ప్రగతి నగర్ రోడ్డు తులసి నగర్‌కు చెందిన పుప్పాల సుజాత(30)ను శుక్రవారం రాత్రి 12.30 గంటల సమయంలో కూకట్‌పల్లిలోని రాందేవ్‌రావు హాస్పిటల్‌కు ఆమె భర్త లక్ష్మణ్ అంబులెన్స్‌లో తీసుకువచ్చాడు. ఆమె అపస్మారక స్థితిలో ఉండటంతో వెంటనే వైద్యులు సీపీఆర్ చేశారు. అయినప్పటికీ సుజాత మృతిచెందింది. ఈ విషయం డాక్టర్లు సుజాత భర్త లక్ష్మణ్‌కు చెప్పగా అతడు బాత్రూమ్‌కు వెళ్లి అక్కడి నుంచి పరారయ్యాడు. డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది లక్ష్మణ్‌కు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో హాస్పిటల్ సిబ్బంది కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విజృంభిస్తున్న దోమలు

- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ఫిర్యాదులకు స్పందించని అధికారులు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న శేరిలింగంపల్లి ప్రాంత వాసులు


చెరువులో పేరుకుపోయిన గుర్రపుడెక్క

గచ్చిబౌలి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి ప్రాంతంలో దోమల బెడద రోజురోజుకు తీవ్రమవుతోంది. గోపి చెరువు, చాకలివాని కుంటల్లో గుర్రపుడెక్క పేరుకుపోయి దోమలకు అవాసాలుగా మారాయి. దీంతో డోయిన్స్ కాలనీ, ఆదర్శ్‌నగర్, సుదర్శన్‌నగర్, పాపిరెడ్డికాలనీ, గోపినగర్, నెహ్రూనగర్, సురభికాలనీ, భిక్షపతినగర్, లింగంపల్లి, వెంకటరెడ్డికాలనీ, దూబేకాలనీ ప్రాంతాల్లో దోమల తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ ప్రాంత వాసులు ఇళ్లలో ఉండలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే పరిస్థితి ఈ విధంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. జీహెచ్‌ఎంసీలో ఎంటమాలజీ శాఖ అధికారులు దోమల నివారణకు చర్యలు చేపట్టాల్సి ఉంది. మొన్నటి వరకు ఆ శాఖకు ఇక్కడ అధికారులు లేకపోవడంతో సమస్య మరింత జఠిలమైంది. అయితే అధికారులు ఇటీవల బదిలీపై వచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని స్థానికులు చెబుతున్నారు. గుర్రపు డెక్కను తొలగించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. మసీద్‌బండ, శ్రీరాంనగర్, చారాగ్ పబ్లిక్‌స్కూల్, రాఘవేంద్రకాలనీ తదితర ప్రాంతాల నుంచి డ్రైనేజీ నీరు నేరుగా గోపినగర్‌లోకి వస్తుండటంతో మురుగునీరు చెరువులోకి చేరుతోంది. దీంతో దోమల బెడదతో పాటు దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్క, వ్యర్థాలను తొలగిస్తేనే సమస్య పరిష్కారమవుతుందని ప్రజలు చెబుతున్నారు.

ఎంటమాలజీ శాఖ పని చేస్తుందా?

దోమల నివారణ చర్యలు చేపట్టాల్సిన ఎంటమాలజీ శాఖ పనిచేస్తుందా లేదా.. ఆ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.. అని ఈ ప్రాంతవాసులు ప్రశ్నిస్తున్నారు. సిబ్బంది సైతం బస్తీల్లో కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, లేకుంటే జీహెచ్‌ఎంసీ వెస్ట్‌జోన్ కార్యాలయం ఎదుట ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

అధికారుల్లో చలనం లేదు



దోమల విజృంభణతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అయినప్పటికీ అధికారుల్లో చలనం లేకపోవడం విచారకరం. ప్రైవేట్ ఆస్పత్రులతో జీహెచ్‌ఎంసీ అధికారులు కుమ్మక్కయ్యారా అనే అనుమానాలు వస్తున్నాయి. దోమల కాటుతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతూ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు.

\- రామస్వామియాదవ్, మాజీ కౌన్సిలర్, లింగంపలి

ఇళ్లకు బంధువులు రావడం లేదు



తీవ్ర దుర్వాసన, దోమలతో ఇళ్లకు బంధువులు కూడా రావడం లేదు. పగలు సైతం బయట కూర్చోలేకపోతున్నాం. ఈ ప్రాంతంలో ఉన్న చెరువులను శుభ్రం చేస్తే తప్ప దోమల బెడద తగ్గదు. ఒత్తిడి చేసి పన్నులు కట్టించుకుంటున్న అధికారులు సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదు. పన్నుల వసూళ్లపై చూపే శ్రద్ధ ప్రజల సమస్యలను పరిష్కరించడంలోనూ ఉండాలి కదా.

\- రామచంద్రారెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్

దోమల నివారణకు చర్యలు చేపడుతున్నాం

గోపిచెరువు, చాకలివాని కుంటలో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగిస్తున్నాం. రెండు రోజుల క్రితమే చాకలివాని కుంటలో గుర్రపు డెక్క తొలగింపు పనులు చేపట్టాం. అదే విధంగా కాలనీలు, బస్తీల్లో ఫాగింగ్ నిర్వహిస్తున్నాం.

\- తనూజ, ఎంటమాలజీ ఏఈ


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

దేశంలో జమిలీ ఎన్నికలు అవసరం

- ఎంపీ ఈటల రాజేందర్

నిజాంపేట్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): దేశంలో జమిలీ ఎన్నికలు అవసరమని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ప్రగతినగర్ శ్రీకృష్ణ గార్డెన్‌లో జరిగిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ అంశంపై జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. జమిలీ ఎన్నికలతో ప్రాంతీయ పార్టీల పాముఖ్యతను పరిశీలించడం, రాజకీయ అవకాశాలు పెంపొందిచడం, పరిపాలనపై దృష్టిని కేంద్రీకరించడం, ఆర్థిక భారం తగ్గించడం వంటి ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, జయశ్రీ, జిల్లా కార్యదర్శులు గిరివర్ధన్‌రెడ్డి, విఘ్నేశ్వరాచారి. నరేంద్రచౌదరి, విజయలక్ష్మి సుబ్బారావు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

దుండిగల్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): మల్లంపేటలో పోచమ్మ గుడి వద్ద డ్రైనేజీని ఎంపీ ఈటల రాజేందర్ పరిశీలించారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ నాయక్‌కు సూచించారు. నిజాంపేట్ కార్పొరేషన్ కమిషనర్ సైతం ఈ విషయంలో చొరవ తీసుకోవాలన్నారు.

ఈదురు గాలుల బీభత్సం..
రోడ్డుపై ఒరిగిన విద్యుత్ టవర్లు

- భారీ వాహనాలు రాకపోవడంతో తప్పిన పెనుప్రమాదం


రోడ్డుపైకి ఒరిగిన విద్యుత్ టవర్లు

రాయదుర్గం, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): శనివారం సాయంత్రం వచ్చిన ఈదురు గాలులతో కురిసిన వర్షానికి గోపన్‌పల్లితండా ఫ్లైఓవర్ వద్ద 33కేవీ విద్యుత్ లైన్లకు సంబంధించిన రెండు టవర్లు పక్కకు ఒరిగాయి. దీంతో ఈ లైన్‌గుండా వెళ్లే విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. గచ్చిబౌలిలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న మెయిన్ సబ్‌స్టేషన్ నుంచి గోపన్‌పల్లి మీదుగా నానక్‌రాంగూడ ఐటీ జోన్‌కు ఈ లైన్ ద్వారా విద్యుత్ సరఫరా చేస్తారు. అయితే విద్యుత్ టవర్లు రోడ్డు వైపు వంగిపోవడంతో గమనించిన స్థానికులు వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సరఫరాను నిలిపివేశారు. గోపన్‌పల్లి, నానక్‌రాంగూడ సబ్‌స్టేషన్ పరిధిలో సుమారు గంట పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అధికారులు ఇలాంటి విపత్కర పరిస్థితులు సంభవించే సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోకుండా బ్యాక్ సపోర్టు సిస్టం ద్వారా గోపన్‌పల్లి, నానక్‌రాంగూడ సబ్‌స్టేషన్లకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. అయితే విద్యుత్ టవర్లు ఒరిగిన సమయంలో ఎలైన వాహనాలు అటువైపు వెళ్లకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. కాగా రోడ్డు విస్తరలో భాగంగా పాత టవర్ల స్థానంలో రెండేళ్ల క్రితం వీటిని ఏర్పాటు చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం ఈ సమస్యకు కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా నల్లగండ్ల నుంచి నానక్‌రాంగూడ ఐటీజోన్ వరకు ఉన్న విద్యుత్ టవర్ల నాణ్యతను పరిశీలించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


స్మశానవాటిక అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సబీహ బేగం

శ్మశానవాటిక అభివృద్ధి పనులు ప్రారంభం

అల్లాపూర్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వి.రామారావు నగర్‌లో కార్పొరేటర్ సబీహ బేగం శనివారం పర్యటించారు. రూ.25 లక్షల వ్యయంతో చేపట్టిన ముస్లిం శ్మశాన వాటిక అభివృద్ధి పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చొరవతో నిధులు మంజూరు చేయించి డివిజన్ పరిధిలోని కాలనీల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ఖబరస్తాన్‌లో కొత్తగా బోరు బావి, అంత్యక్రియలకు వచ్చిన వారికి షెడ్డు, గదుల మరమ్మతులు, కంపౌండ్ వాల్ పెయింటింగ్ పనులు, గ్రిల్‌తో పాటు పలు అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ వినాయకరావు, బీఆర్ఎస్ పార్టీ కూకట్‌పల్లి బీసీ సెల్ అధ్యక్షుడు నాగుల సత్యం, వెంకటయ్య యాదవ్, మక్సూద్, ముఖ్తార్, మన్సూర్, రామ్‌రెడ్డి, ఆవుల సంజీవ, వెంకటరమణ, అక్రమ్, శేషారావు, రాజు చారి పాల్గొన్నారు.

లక్ష్మీగణపతి ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం


హోమం నిర్వహిస్తున్న అర్చకులు

చందానగర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): చందానగర్ శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు లక్ష్మీగణపతి స్వామివారికి విశేష పంచామృతాభికాలు. గణపతిపూజ, పుణ్యాహవాచనం, దీక్షధారణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం ధ్వజారోహన, వాస్తుపూజ, వాస్తు హోమం, యాగశాల ప్రవేశం చేశారు. కార్యక్రమంలో అలయ చైర్మన్ రమణమూర్తి, సభ్యులు పాల్గొన్నారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు విశేష పూజలు కొనసాగుతాయని అలయ కమిటీ సభ్యులు తెలిపారు. స్వామివారికి విశేష పంచామృతాభిషేకాలు, నవగ్రహ ఆరాధన, దేవతారాధన, క్షేత్రపాలక ఆరాధన తదితర కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు.


విశ్వేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు

బందా విశ్వేశ్వరరావుకు నివాళి

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలో నాలుగో రోడ్డులో బందా విశ్వేశ్వరావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మాజీ కౌన్సిలర్ హరీష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన కాలనీ ఆవిర్భావం నుంచి ఉన్నారని, పేద ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడ్డారన్నారు. కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లోని హౌసింగ్ బోర్డు ఫంక్షన్ హాల్లో బీజేపీ సీనియర్ నాయకుడు బందా విశ్వేశ్వరరావు సంతాప సభను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు బైరెడ్డి గోపాల్‌రెడ్డి, పట్లోళ్ల నాగిరెడ్డి, విద్యా వెంకట్, చెరుకు కుమారస్వామి, మధు గౌడ్, కట్టా నరసింగరావు, పిడుగు నాగశ్రీనివాస్, నూరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు తాగేందుకు నీళ్లు ఇవ్వలేరా?

- అధికారులను ప్రశ్నించిన ఎమ్మెల్యే మాధవరం


ప్రజలను అడిగి నీటి సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రజలు తాగేందుకు కూడా నీళ్లు ఇవ్వలేరా అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ప్రశ్నించారు. కేపీహెచ్‌బీ ఫేజ్-1, ఫేజ్-2 అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు జలమండలి జీఎం ప్రభాకర్‌రావు, మేనేజర్ వైష్ణవి, అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన ఎల్ఐజీ గృహాల్లో తాగునీటి సరఫరాను పరిశీలించారు. నీటి సరఫరా గ్రౌండ్ ఫ్లోర్‌లో వారికే సరిపోవడం లేదని, రెండు, మూడు అంతస్తుల్లో ఉండే వారి పరిస్థితి ఏంటని ఆయన పశ్నించారు. ఎల్ఐజీ, ఎంఐజీ, ఈడబ్ల్యూఎస్, హెచ్ఐజీ గృహ సముదాయాల్లో ఉండే పేదలకు తాగునీటిని కూడా సరఫరా చేయలేరా అని అన్నారు. మోటార్లు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం ఎంత వరకు సమంజసమో ఆలోచించాలన్నారు. వ్యాపార, వాణిజ్య అవసరాల కోసం మోటార్లు పెట్టుకుంటే చర్యలు తీసుకోవాలని కానీ, గృహ అవసరాల కోసం సంపు నుంచి పైకి వెళ్లేదుకు, లో ప్రెషర్ సమయంలో మోటార్ పెట్టుకోకపోతే నీళ్ల ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. పేదలపై ప్రతాపం చూపకుండా పెద్దలపై యాక్షన్ తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తాగునీరు ఇవ్వలేక ప్రజలను మోటార్ల పేరుతో వేధిస్తుందని ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతి కుటుంబానికి నెలకు 20వేల లీటర్లు ఫ్రీగా ఇస్తుంటే కాంగ్రెస్ సర్కారు మాత్రం తాగునీరు అందించలేకపోతుందని విమర్శించారు. పేదలను ఇబ్బందలకు గురిచేస్తే జలమండలి కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేస్తానని ఆయన హెచ్చరించారు.

రన్నింగ్ బస్ నుంచి దిగుతుండగా ప్రమాదం

- మహిళకు తీవ్ర గాయాలు

బాలానగర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): బస్టాపు దాటిపోతోందని రన్నింగ్ బస్సులోంచి దూకిన మహిళ తీవ్ర గాయాలపాలైంది.. ఈ ఘటన శనివారం ఉదయం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చింతల్ భగత్ సింగ్‌నగర్‌లో నివసించే బి.అనిత(40) బాలానగర్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో స్వీపర్‌గా పనిచేస్తోంది. ఈ క్రమంలో ఆమె శనివారం ఉదయం విధులకు వెళ్లేందుకు ఇంటి నుంచి బయలుదేరింది. గణేష్‌నగర్ బస్టాపు వద్ద దుండిగల్ నుంచి అఫ్జల్‌గంజ్ వైపు వెళ్లే బస్సు ఎక్కింది. బస్సు రద్దీగా ఉండడంతో బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా బస్టాపును గమనించలేదు. దీంతో బస్టాపు దాటిందని తెలుసుకుని డ్రైవర్‌ను బస్సు ఆపమని కోరింది. అయితే డ్రైవర్ బస్సు ఆపేలోపే కిందకు దూకడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ఆమెను 108 సహాయంతో జీడిమెట్ల మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ కార్డుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించండి

- కార్పొరేటర్ నర్సింహ యాదవ్


అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

ఓల్డుబోయినపల్లి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): రేషన్ కార్డుల దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అవకతవకలు జరగకుండా చూడాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అధికారులకు సూచించారు. శనివారం ఓల్డుబోయినపల్లి హస్మత్‌పేట్‌లో రేషన్ కార్డుల దరఖాస్తులను తనిఖీ చేసేందుకు వచ్చిన సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ శృతిని కలిసి తనిఖీల తీరును పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి దరఖాస్తుదారుల సమాచారాన్ని సేకరించాలని కోరారు. ఎలాంటి సహకారం కావాలన్నా తమను సంప్రదించవచ్చని ఆయన అధికారులకు సూచించారు. ఈ విషయంపై డిప్యూటీ తహసీల్దార్ శృతిని ఆంధ్రజ్యోతి వివరాలు కోరంగా.. ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో రేషన్ కార్డుల కోసం సుమారు 1500 దరఖాస్తులు వచ్చాయన్నారు. మూడు రోజుల నుంచి దరఖాస్తుల వెరిఫికేషన్ జరుగుతోందని చెప్పారు.

కేసీఆర్ ప్రసంగం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు

ఫతేనగర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్‌లో తలపెట్టిన బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్ పార్కులో డివిజన్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పలు సూచనలు చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలైనా అభివృద్ధి పనులేవీ ముందుకు సాగడం లేదన్నారు. కాంగ్రెస్ పాలనతో విసిగి వేసారి పోయిన తెలంగాణ ప్రజలు కేసీఆర్ ఏం మాట్లాడతారోనని ఆశగా ఎదురు చూస్తున్నారన్నారు. 27న వరంగల్ సభతో బీఆర్ఎస్ సత్తాను చాటాలని ఆయన బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.



సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న బాలానగర్ డీసీపీ సురేష్‌కుమార్

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం: డీసీపీ

నిజాంపేట్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : కాలనీ వాసుల భద్రత, సంరక్షణ కోసం ఏపీఆర్ ప్రణవ్ అంటిలియా కమ్యూనిటీలో బాచుపల్లి పోలీస్ శాఖ సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ టీవీ వ్యవస్థను శనివారం సాయంత్రం బాలానగర్ డీసీపీ సురేష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీసీ కెమెరాల వల్ల నేరస్తులను పట్టుకోవడమే కాకుండా నేరాలు కూడా తగ్గుతాయన్నారు. బాచుపల్లి పోలీసుల సూచనతో 100 సీసీ టీవీ కెమెరాలను ఏపీఆర్ ప్రణవ్ అంటిలియాలోనే కాకుండా మియాపూర్ నుంచి గండిమైసమ్మ రోడ్డు కవరయ్యే విధంగా ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమానికి పోలీస్ ఉన్నతాధికారులు పి. సత్యనారాయణ , కె. శ్రీనివాసరావు, బాచుపల్లి సీఐ జె. ఉపేందర్ రావు, నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ , ప్రణీత్ గ్రూప్ ఎండీ ప్రత్యేక అధికారులుగా హాజరయ్యారు,

అనుమతి లేని నిర్మాణాన్ని అడ్డుకోవాలని డీసీకి వినతి

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి భాగ్యలక్ష్మి కాలనీలోని ప్లాట్ నెంబర్ 343లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాలకు చెందిన ఓ మహిళకు సంబంధించిన ఖాళీ స్థలముంది. అయితే స్థానికంగా ఉండే కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా ఆ ప్లాటులో ఆలయం పేరుతో నిర్మాణాలు చేపడుతున్నారని, అడ్డుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో డి.యాదగిరి అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించాడు. దీంతో తదుపరి విచారణ చేపట్టే వరకు సదరు స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా నోటీసులు జారీ చేయాలని జీహెచ్‌ఎంసీ అధికారులకు ఆదేశాలిచ్చిందని యాదగిరి తెలిపారు. ఈక్రమంలో శనివారం కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహను కలిసి సదరు నిర్మాణం చేపట్టకుండా కోర్టు స్టేటస్‌కో ఇచ్చిందని, నోటీసులు ఇవ్వాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. త్వరలోనే నోటీసులు జారీ చేస్తామని, అప్పటి వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నక్క ప్రకాష్, అవిజ జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.



డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులకు ప్రశంసాపత్రాలు అందజేసిన సీఐ మల్లేశ్

రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి

జీడిమెట్ల,ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు నిబంధనల ప్రకారం డ్రైవింగ్ నేర్పించి రోడ్డు ప్రమాదాల నివారణకు తోడ్పాడాలని జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేశ్ అన్నారు. శనివారం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులకు సీఐ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందించారు. అదే విధంగా గతంలో పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుళ్లకు డ్రైవింగ్ నేర్పించిన వారిని అభినందించారు. డ్రైవింగ్ నేర్చుకోవడానికి వచ్చేవారికి ప్రమాదాలు జరగకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించాలని కోరారు. కార్యక్రమంలో డీఐ కనకయ్య, ఎస్ఐ నాయుడు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉపకమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు ఆకుల సతీష్, జైశంకర్‌గౌడ్

ఫాక్స్‌సాగర్ నాలాపై స్టీల్‌బ్రిడ్జి నిర్మించాలి: బీజేపీ

జీడిమెట్ల,ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల ఫాక్స్‌సాగర్ నాలాపై స్టీల్ బ్రిడ్జి నిర్మించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు చిత్తశుద్ధి లేదని బీజేపీ నాయకులు ఆకుల సతీష్, నల్ల జయశంకర్‌గౌడ్ విమర్శించారు. షాపూర్‌నగర్ నుంచి సుచిత్రకు వెళ్లే ఫైప్‌లైన్ రోడ్డులో బ్రిడ్జి నిర్మాణానికి 2021-22లో ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్టు కింది రూ. 56కోట్లు మంజూరు చేశామని అప్పటి ప్రభుత్వం, ప్రస్తుత ఎమ్మెల్యే వివేకానంద్ ప్రకటించినా ఇప్పటి వరకు రాయితీసి రాయి పెట్టలేదన్నారు. పనులు చేపట్టాలని శనివారం కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉపకమిషనర్ నర్సింహకు వినతి పత్రం అందించారు. తక్షణమే బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజల కష్టాలను తీర్చాలని కోరారు. కార్యక్రమంలో చందు, అరుణ్‌రావు, శ్యామ్‌కిరణ్‌రెడ్డి, ఎల్లస్వామి, తేజ పాల్గొన్నారు.

బాపూనగర్‌లో తాగునీరు వృథా

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి బాపూనగర్ రోడ్ నెంబర్ 2లో తాగునీరు రోడ్డు పాలవుతోంది. స్థానికులకు నీటిని విడుదల చేసిన ప్రతిసారీ వాల్వ్ ద్వారా నీరు లీకవుతూ రోడ్డుపై వృథాగా పోతున్నదని స్థానికులు తెలిపారు. నీటి వృథాను అరికట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



రోడ్డుపై పారుతున్న తాగునీరు



అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న కాలనీవాసులు

రాఘవేంద్రకాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని రాఘవేంద్రకాలనీ సంక్షేమ సంఘాన్ని కాలనీ వాసులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డీవీ నారాయణ, ఉపాధ్యక్షుడిగా సతీష్, ప్రధాన కార్యదర్శిగా ఉమాపతిరావులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వాసులంతా కలిసి వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధ్యక్షుడు డీవీ నారాయణ మాట్లాడుతూ, తమపై నమ్మకంతో బాధ్యతలు కట్టబెట్టిన కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు.

ప్రభుత్వ ఖాళీ స్థలానికి మీటర్ల మంజూరు

- ఒకే గదిలో 30 విద్యుత్ మీటర్లు లభ్యం
- ప్లాట్ల డబుల్ అమ్మకాలపై పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చిన దందా

దుండిగల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : అది ప్రభుత్వ భూమి.. అక్కడ గదులు లేవు.. అయినా ఖాళీ స్థలాలకు విద్యుత్ మీటర్లు వచ్చాయి. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం (2022)లో స్థానిక విద్యుత్ అధికారులు అడ్డదారిలో గదులు లేకున్నా విద్యుత్ మీటర్లు మంజూరు చేశారు. ఆ మీటర్లను తెచ్చుకున్న భూకబ్జాదారుడు వాటిని ఓ గదిలో పెట్టి తాళం వేశాడు. విద్యుత్ రికార్డుల్లో మాత్రం అక్కడ మీటర్లు ఉన్నాయి. ప్రతినెలా నామమాత్రంగా బిల్లులు కడుతుండటంతో అధికారులు ఎవ్వరూ ఆ మీటర్లపై దృష్టి సారించలేదు.

ప్రభుత్వ భూమిని కబ్జాచేసి లేఅవుట్..

సర్వేనెంబరు 453,454లో వందలాది ఎకరాల భూమి అందులో గతంలో పల్లవి ఆశ్రమం అని కొందరు ఆశ్రమాన్ని నిర్మించుకొని కొందరికి ఆశ్రయం ఇచ్చారు. దాని పక్కనే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొందరు భూకబ్జాదారులు గదులు నిర్మించి వివేకానంద కాలనీ అనే పేరుతో బోర్డు ఏర్పాటు చేశారు. అక్కడ గతంలో 2009 నుంచి 2012 వరకు కొందరు లే-అవుట్ చేసి కొందరికి ప్లాట్లను విక్రయించారు. కొంత కాలానికి అక్కడ లే-అవుట్ చేసిన భాగస్వాములు విడిపోయారు. ఆ తర్వాత ఎవరికి వారు ఇష్టానుసారంగా అదే ప్లాట్లను రెండవ దఫా విక్రయాలకు తెరలేపారు. అసలే ప్రభుత్వ భూమి, తక్కువ ధరకు దొరుకుతుంది కదా అని సామాన్యులు వాటిని కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం వివేకానంద కాలనీలో ఈ మీటర్ల వ్యవహారానికి శ్రీకారం చుట్టిన వేణుమాదవ్‌కు మరికొందరు సహకరించినట్లుగా స్థానికులు చెప్తున్నారు. అయితే, బహిరంగంగా మాత్రం చెప్పలేకపోతున్నారు. విద్యుత్ మీటర్లు ఇచ్చిన సమయంలో విద్యుత్ కార్యాలయంలో పని చేసే ఎస్ఎల్ఐ శ్రీనివాస్ అనే ఉద్యోగి సంతకాలు ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇతనికి బౌరంపేటలో పని చేస్తున్న వెంకట్‌రెడ్డి, అతని అనుచరులు శేఖర్‌రెడ్డి సహకరించినట్టు ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై సమగ్ర విచారణ జరిపితేనే వాస్తవాలు బయటకు వస్తాయి.

దుండిగల్ సర్వే నం.453,454ల్లో...

దుండిగల్ మున్సిపాలిటీ దొమ్మర పోచంపల్లి విద్యుత్ సబ్-స్టేషన్ పరిధి దుండిగల్ గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబరు 453,454ల్లో ఏర్పడిన కబ్జా కాలనీలో ఈ విద్యుత్ మీటర్ల తతంగం తాజాగా వెలుగు చూసింది. ప్లాట్ల వివాదంపై తమకు అందిన ఫిర్యాదుల ఆధారంగా విచారణ చేపట్టిన దుండిగల్ సీఐ సతీష్ శనివారం తమ సిబ్బందిని అక్కడికి పంపి, ఆ గది తాళాలు తెరిచి చూడగా, 30 విద్యుత్ మీటర్లు లభించాయి. దీనికి సంబంధించిన అసలు సూత్రధారులు, పాత్ర దారులు ఎవరు? అక్కడ గదులు కూడా లేవు, ఈ విద్యుత్ మీటర్లను ఎందుకు తెచ్చారు అనే కోణంలో దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.



మీటర్ల వ్యవహారం వెలుగు చూసింది ఇలా..

ఇదే ప్లాట్లలో 120 కాలనీకి చెందిన అక్బర్ అనే వ్యక్తి అతనితో పాటు మరో నలుగురు సత్యనారాయణ అనే వ్యక్తి వద్ద ప్లాట్లను కొనుగోలు చేశారు. కొన్ని కాగితాల ఆధారంగా గత నెల నుంచి ఆ ప్లాట్లలో గదులు నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే, వేణుమాధవ్ అనే వ్యక్తి, అతడి అనుచరులు పునాదులను తవ్వ వద్దు, నిర్మాణాలు చేపట్టవద్దని అడ్డుపడుతున్నారు. దీంతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు తమ వద్ద ఉన్న కాగితాలతో దుండిగల్ పోలీసులను ఆశ్రయించారు. ఒకే ప్లాట్‌ను ఇద్దరు, ముగ్గురికి ఎలా విక్రయాలు చేస్తారు? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. 2009 నుంచి అక్కడ జరిగిన క్రయ విక్రయాలపై సబ్-రిజిస్ట్రార్ల వద్ద పూర్తి సమాచారం సేకరించారు. ఈ క్రమంలో ప్లాట్ల కొనుగోలు దారులు ఆ కాలనీలో తాళాలు వేసి ఉన్న ఒక గదిని పరిశీలించగా 30 మీటర్లు గోడకు కొట్టి కనిపించాయి.

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం..

దుండిగల్‌లో ఒకే గదిలో దొరికినవిద్యుత్ మీటర్ల విషయం శనివారం సాయంత్రం మా దృష్టికి వచ్చింది. వెంటనే ఆన్‌లైన్‌లో పరిశీలించాం. ఈ 30 మీటర్లు మాత్రం సెప్టెంబర్ 2022 నుంచి ఇచ్చినట్టు తెలుస్తోంది. అప్పట్లో ఆన్‌లైన్ విధానంలో మీటర్ కావాలంటే తప్పని సరిగా దరఖాస్తు చేసుకున్న వ్యక్తి విద్యుత్ కార్యాలయంలో ఫొటో దిగాల్సి ఉంటుంది. కాబట్టి దీనిపై పూర్తి సమాచారం సేకరించి బాధ్యులైన ఉద్యోగులపై చర్యలు తీసుకుంటాం.

విద్యుత్ ఏడీఈ వీరేశం, జీడిమెట్ల.

ఒక్కో మీటర్‌కు రూ. 18 వేలు?

వాస్తవంగా ఒక మీటర్ కావలంటే సామాన్యుడు రూ. 2850 లు ఆన్‌లైన్‌లో చెల్లించి, ప్లాట్ పత్రాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అయితే, ఇక్కడ విద్యుత్ అధికారులు, సిబ్బంది మాత్రం సామాన్యుడికి ఒక మీటర్లు ఇవ్వాలంటే రూ. 6 వేలు వసూళ్లు చేస్తుంటారు. విద్యుత్ మీటర్ తప్పనిసరి కాబట్టి ప్రజలు అడిగినంత చెల్లిస్తారు. కాకపోతే ఖాళీ స్థలాలకు విద్యుత్ మీటర్లు ఎలా వచ్చాయి. దీని వెనుక ఎవరి పాత్ర ఉంది అనేది పెను సవాల్‌గా మారింది. ఇక్కడ ఒక్క మీటర్‌కు రూ. 18 వేలు తీసుకొని మొత్తం 30 నుంచి 50 మీటర్ల వరకు విద్యుత్ సిబ్బంది ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ మీటర్లను జారీకి కింది స్థాయి నుంచి పై స్థాయి అధికారుల వరకు దాదాపు రూ. 10 లక్షలు చేతులు మారినట్లు సమాచారం. ఈ మీటర్లు ఇచ్చిన సమయంలో డీపోచంపల్లి ఏఈగా ఉన్న అధికారి 20 రోజుల క్రితమే లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. ప్రస్తుతం ఆ స్థానంలో నూతన ఏఈ రావాల్సి ఉంది. ఈ లోపు గదులు లేని ఖాళీ స్థలాలకు విద్యుత్ మీటర్లు ఇచ్చిన వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

ప్రభుత్వ స్థలంలో జోరుగా అక్రమ నిర్మాణాలు

- వరుస సెలవుల నేపథ్యంలో బరి తెగించిన కబ్జారాయుళ్లు
- స్థానికులు ఫిర్యాదు చేసినా పట్టించుకోని రెవెన్యూ అధికారులు

దుండిగల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : వరుస సెలవుల నేపథ్యంలో దుండిగల్ గండిమైసమ్మ మండలం సర్వే నెంబర్ 120లోని డాక్టర్ బస్తీ, చంద్రశేఖర్‌రెడ్డి నగర్‌ల్లోని ప్రభుత్వ భూమిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలకు తెరలేపారు. చంద్రశేఖర్‌రెడ్డి నగర్‌లో గాంధీ విగ్రహం ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిలో 700 గజాల స్థలాన్ని ఆక్రమించిన కబ్జాదారులు ముందుగా షెడ్డు వేశారు. పక్కనే మరో రెండు నిర్మాణాలను చేపడుతున్నారు. అందులో ఒక నిర్మాణం పూర్తి కాగా.. మరో నిర్మాణం చివరి దశకు చేరుకుంది. ఈ విషయం తెలిసిన రెవెన్యూ అధికారులు తమకేమీ తెలియనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే, కొందరు మీడియా ముసుగులో ఆ నిర్మాణాలను బాహాటంగానే చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎవరైనా ఇదేమిటని ప్రశ్నిస్తే.. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని బెదిరిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయం తహసీల్దార్, ఆర్ఐ దృష్టికి తీసుకెళ్తే పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్తున్నారు తప్ప.. ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలు లేవంటున్నారు. ఇదే తరహాలో డాక్టర్ బస్తీలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇక చంద్రశేఖర్‌రెడ్డినగర్‌లో 700 గజాల్లో వెలసిన అక్రమ నిర్మాణాలపై ఉదయం 11 గంటలకు మీడియా ద్వారా తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్తే.. ఆర్ఐను ఘటనా స్థలానికి వెళ్లి చర్యలు తీసుకోవాలని ఆదేశించామని చెప్పారని, సాయంత్రం అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు చెప్తున్నారు. మూడు రోజులుగా వచ్చిన వరుస సెలవులను ఆసరా చేసుకున్న కబ్జాదారులు బాహాటంగానే నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.



చంద్రశేఖర్‌రెడ్డి నగర్‌లోని ప్రభుత్వ స్థలంలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు

రెండు రోజుల్లో చర్యలు : తహసీల్దార్ మతిన్

ప్రభుత్వ భూముల్లో ఆక్రమ నిర్మాణాల విషయమై గండిమైసమ్మ దుండిగల్ మండల తహసీల్దార్ మతిన్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా... తానే రెండు రోజుల్లో స్వయంగా ఆ నిర్మాణాలను పరిశీలించి, పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటానని అన్నారు.



టీపీసీసీ అధ్యక్షుడితో నర్సారెడ్డి భూపతిరెడ్డి తదితరులు

మహేష్‌కుమార్ గౌడ్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు

దుండిగల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను శనివారం ఉదయం మేడ్చల్ నియోజవర్గ ఇన్‌చార్జి వజ్రేష్‌యాదవ్, ఉప్పల్ నియోజవర్గ ఇన్‌చార్జి పరమేశ్వర్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా నియోజవర్గాల వారీగా జరుగుతున్న 'జైబాపూ జైభీమ్ జైసంవిధాన్' కార్యక్రమాల గురించి చర్చించారు. కుత్బుల్లాపూర్ నియోజవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్‌కార్పొరేషన్ దుండిగల్ కొంపల్లి మున్సిపాలిటీలతో పాటు 8 జీహెచ్‌ఎంసీ డివిజన్‌ల్లో పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రలను, భారీ ఎత్తున పాల్గొన్న ప్రజల గురించి భూపతిరెడ్డి మహేష్‌కుమార్ గౌడ్‌కు వివరించారు.



ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ నాగరాజు

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన అవసరం

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థి ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగి ఉండి, స్కూల్ బస్సుల్లో, ఆటోల్లో ప్రయాణించేటప్పుడు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్‌లోని ప్రణవ్ ఇంటర్నేషనల్ స్కూల్లో విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రోడ్లపై పరిగెత్తడం, ఆడుకోవడం మానాలని, ఫుట్‌పాత్‌పై నడిచేటప్పుడు జీబ్రా కాసింగ్ ఉపయోగించాలన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను తెలుసు కోవడమే కాకుండా తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : పౌషికాహార వారోత్సవాల్లో భాగంగా శనివారం రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్‌లోని అంగన్‌వాడీ సెంటర్‌లో ఐసీడీఎస్ అధికారులు గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం చిన్నారులకు పౌషికాహారం ఎలా అందించాలో గర్భిణులకు తెలి యజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ అధికారి ఆర్‌జీడీ మోతీ, సీపీడీఓ రేణుకా, స్వామి, లక్ష్మీనాథ్, జ్యోతి, జగదీశ్వరి, లలిత, నాగలక్ష్మీ, జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.



పార్కులో శ్రీనివాస్‌రెడ్డితో కలిసి స్థానికుల నుంచి వినతిపత్రం తీసుకుంటున్న కమిషనర్ సాబేర్‌అలీ

కొలన్ తులసిరెడ్డి కాలనీలో పర్యటించిన కమిషనర్

నిజాంపేట్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని కొలన్ తులసిరెడ్డి కాలనీలో శనివారం నిజాంపేట్ కమిషనర్ సాబేర్‌అలీ కాలనీ వ్యవస్థాపకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పర్యటించారు. కాలనీతో పాటు కాలనీలోని పార్కును సందర్శించారు. కాలనీలోని రోడ్ల సమస్యను స్థానికులతో పాటు శ్రీనివాస్‌రెడ్డి కమిషనర్‌కు వివరించారు. పార్కులో అత్యవసరమైన వాకింగ్ ట్రాక్‌ను పునరుద్ధరిస్తామని కమిషనర్ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి ఆదేశాలతో, కమిషనర్ సహకారంతో తులసిరెడ్డి కాలనీలోని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని కాలనీ వాసులకు శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ రామకృష్ణ, సీనియర్ సిటిజన్ కృష్ణారెడ్డి, దుర్గాప్రసాద్, లక్ష్మణ రావు, కొలన్ తులసి రెడ్డి కాలనీ పార్కు అసోసియేషన్ సభ్యులు సుధీర్ వర్మ, ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు.

108లో గర్భిణీ ప్రసవం

జీడిమెట్ల,ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి): 108 వాహనంలో ఓ మహిళా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. సిబ్బంది సకాలంలో వైద్యం అందించడంతో తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారు. నాగర్‌కర్నూల్‌కు చెందిన కొమరయ్య, సీత(21)లు భార్యాభర్తలు. వీరు సూరారంలో నివాసముంటున్నారు. భర్త సెక్యూరిటీగార్డుగా పని చేస్తున్నాడు. కాగా, నిండు గర్భిణి అయిన సీతకు నొప్పులు రావడంతో 108కి సమాచారం అందించారు. గాంధీ ఆసుపత్రికి తరలిస్తుండగా బాలానగర్ సమీపంలో నొప్పులు ఎక్కువ కావడంతో సిబ్బంది 108లోనే ప్రసవం చేశారు. పండంటి ఆడపిల్లకు సీత జన్మనిచ్చింది. 108 సిబ్బందిని స్థానికులు అభినందించారు.

పేదల గొంతుకనై మాట్లాడతా..

- సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

జీడిమెట్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : ప్రజల సమస్యలను శాసన మండలిలో ప్రస్తావిస్తానని, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల తరఫున పోరాడతానని సీపీఐ శాసన మండలి సభ్యుడు నెల్లికంటి సత్యం అన్నారు. ఏఐటీయూసీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ, గతంలో కమ్యూనిస్టు నాయకులు ప్రజల సమస్యలపై శాసన మండలిలో చర్చించే వారని.. కానీ నేడు పార్లమెంట్, అసెంబ్లీ బడా వ్యాపారులకు, రౌడీలకు, డబ్బులు ఖర్చు పెట్టేవారికి నిలయమైందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి, ఉపాధ్యక్షుడు ఏసురత్నం, జిల్లా సహాయ కార్యదర్శి ఉమామహేష్, నాయకులు శ్రీనివాస్, రవి, హరినాథ్, చందర్ పాల్గొన్నారు.

కార్మికులకు నూతన వేతన ఒప్పందం

జీడిమెట్ల,ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలోని సాయినార్ లేబొరేటరీస్ కార్మికులకు నూతన వేతన ఒప్పందం జరిగింది. ఐఎన్‌టీయూసీ నాయకుడు చింతల నాగరాజు సారథ్యంలో ఈఅగ్రిమెంట్ జరిగింది. ప్రతి కార్మికునికి రూ. 16 వేలు మూలవేతనం, కుటుంబ సభ్యులందరికీ 3 లక్షల ఆరోగ్యబీమా, రెండు జతల బట్టలు, దసరాకు 20శాతం బోనస్, ఉగాదికి గిఫ్ట్ ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించింది. కార్యక్రమంలో డీసీఎల్ శ్యాంసుందర్‌రాజు, సాయినార్ కంపెనీ డైరెక్టర్లు పుల్లయ్యనాయుడు, హెచ్‌ఆర్ నాగమణి, యూనియన్ ఉపాధ్యక్షుడు ఎమ్మెస్‌రాజు, జనరల్ సెక్రెటరీ శ్రీనివాసులు, జాయింట్ సెక్రెటరీలు వాసునాయుడు, శేఖర్, నిరంజన్, రాంబాబు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

దేశంలో జమిలీ ఎన్నికలు అవసరం

- ఎంపీ ఈటల రాజేందర్

నిజాంపేట్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): దేశంలో జమిలీ ఎన్నికలు అవసరమని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ప్రగతినగర్ శ్రీకృష్ణ గార్డెన్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ అంశంపై శనివారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. జమిలీ ఎన్నికలతో ప్రాంతీయ పార్టీల పాముఖ్యతను పరిశీలించడం, రాజకీయ అవకాశాలు పెంపొందిచడం, పరిపాలనపై దృష్టిని కేంద్రీకరించడం, ఆర్థిక భారం తగ్గించడం వంటి ప్రయోజనాలు ఉంటాయన్నారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, జయశ్రీ, జిల్లా కార్యదర్శులు గిరివర్ధన్‌రెడ్డి, విగ్నేశ్వరాచారి. నరేంద్రచౌదరి, విజయలక్ష్మి సుబ్బారావు, సుమన్‌రావు, డాక్టర్ రాజు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

దుండిగల్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): మల్లంపేటలో పోచమ్మ గుడి వద్ద డ్రైనేజీని ఎంపీ ఈటల రాజేందర్ పరిశీలించారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ నాయక్‌కు సూచించారు. నిజాంపేట్ కార్పొరేషన్ కమిషనర్ సైతం ఈ విషయంలో చొరవ తీసుకోవాలన్నారు. ప్రగతినగర్‌లో శనివారం జరిగిన సమావేశంలో మల్లంపేటకు చెందిన బీజేపీ నాయకుడు ఎంబరి ఆంజనేయులు గ్రామంలో ఉన్న రోడ్డు, డ్రైనేజీ సమస్యలను పరిశీలించాలని ఎంపీ ఈటలను కోరారు. దీంతో ఆయన ప్రజల ఇబ్బందులను తెలుసుకున్నారు. రోడ్డు విస్తరణతో మల్లంపేట గ్రామస్తులు ఇళ్లు కోల్పోయి నష్టపోయే అవకాశం ఉందని.. నష్టపరిహారం కింద మరో ప్రాంతంలో భూమిని కేటాయించాలని అధికారులకు ఈటల సూచించారు.

విద్యుదాఘాతంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి

జీడిమెట్ల,ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): విద్యుత్‌షాక్‌తో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందాడు. దాదాపు 40 ఏళ్ల వయస్సు కలిగిన వ్యక్తి కుత్బుల్లాపూర్ సమీపంలోని బీరప్పనగర్ చర్చివద్ద విద్యుదాఘాతానికి గురై శనివారం మృతి చెందాడు. స్థానికులు జీడిమెట్ల పోలీసుల కు సమాచారం ఇవ్వగా శవాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడిని గుర్తించిన వారు జీడిమెట్ల పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.



పారిశుధ్య కార్మికుడిపై స్వచ్ఛ ఆటో డ్రైవర్ దాడి

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : పారిశుధ్య కార్మికుడిపై స్వచ్ఛ ఆటో డ్రైవర్ దాడికి పాల్పడిన ఘటన కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో జరిగింది. రంగారెడ్డినగర్ డివిజన్‌లో పారిశుధ్య కార్మికుడిగా పని చేస్తున్న నర్సింహ అనే వ్యక్తి రోజు మాదిరిగానే శనివారం ఉదయం 5 గంటలకు విధులకు హాజరయ్యాడు. పేరును నమోదు చేసుకునేందుకు నర్సింహ లైన్‌లో నిల్చున్నాడు. అదే సమయంలో పూలరంగడు అనే స్థానిక స్వచ్ఛ ఆటో డ్రైవర్ వేగంగా వచ్చి నర్సింహపై పడబోగా పక్కకు తప్పించుకున్నాడు. దీంతో ఇరువురి మధ్య చిన్నపాటి ఘర్షణ జరిగింది. పూలరంగడు తనతోటి స్వచ్ఛ ఆటో డ్రైవర్లతో పాటు సహాయకులైన మహిళలను సుమారు 20 మందిని అక్కడికి పిలిచి నర్సింహపై దాడి చేశాడు. దాడిలో నర్సింహ మూతికి, వీపుపై గాయాలయ్యాయి. స్థానికులు నచ్చచెప్పి అక్కడి నుంచి వారిని పంపించి వేశారు. ఇలా ఉండగా, తనపైనే దాడి చేశాడని పూలరంగడు, అతనితో పాటు పని చేసే వారంతా కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయానికి చేరుకుని సర్కిల్ వైద్యాధికారి డా.కవితకు ఫిర్యాదు చేశారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించి తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నర్సింహ వచ్చాక ఈ పంచాయితీ కొలిక్కిరానుంది. కాగా, స్వచ్ఛ ఆటో డ్రైవర్ల ప్రవర్తన సరిగాలేదని, నిత్యం ఏదో ఒక గొడవ చేస్తున్నారని డా.కవిత అంటున్నారు. వైద్యురాలు ఇరువర్గాలతో చర్చిస్తుండగా దాడి చేసిన పూలరంగడు తన ఫోన్‌లో వీడియోలు తీస్తూ తనతో పాటు వచ్చిన ఆటో డ్రైవర్ల రెచ్చగొట్టేలా ప్రవర్తించాడు.